



# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, బుధవారం 02-02-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 114 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# ఆర్థిక ఊతం లక్ష్యంగా బడ్జెట్






న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రి హెూదాలో నాలుగోసారి లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు నిర్మలా సీతారామన్. 62 ఏళ్ల నిర్మలమ్మ 92 నిమిషాలపాటు ప్రసంగించారు. అయితే గతంతో పోలిస్తే ఈ దఫా ఆమె బడ్జెట్ ప్రసంగం త్వరగానే ముగించేశారు. 2019 బడ్జెట్ ప్రసంగం 2 గంటల 17 నిమిషాలపాటు ప్రసంగించి.. గతంలో జశ్వంత్ సింగ్(2003లో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు 2 గంటల 15 నిమిషాలు ప్రసంగించారు) రికార్డును బద్ధలు కొట్టారామె. ఆపై 2020లో 2 గంటల 42 నిమిషాలు(భారత్ సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం!),

తరువాయి 7లో..

- ఐటీ రిటర్న్‌ల దాఖలుకు వెసులుబాటు
- వేతన జీవులకు నిరాశ
- మూడేళ్ల లో 400 వందే భారత్ రైళ్లు
- ఆ విమర్శల్ని పట్టించుకోం : నిర్మలా సీతారామన్

**బడ్జెట్ అంచనాలు :**

- 2022-23 మొత్తం బడ్జెట్ అంచనాలు రూ. 39.45 లక్షల కోట్లు
- 2022-23 బడ్జెట్‌లో ద్రవ్య లోటు 6.9 శాతం
- 2025-26 నాటికి ద్రవ్య లోటు 4.5 శాతానికి తగ్గింపే లక్ష్యం
- 2022-23 ఆదాయ వనరులు రూ. 22.84 లక్షల కోట్లు
- 2022 జనవరిలో జీఎస్టీ వసూళ్లు రూ. 143 లక్షలు కోట్లు

## కేంద్ర బడ్జెట్ 2022 కీలకాంశాలు..

పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ నాల్గోసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. సుమారు గంటన్నరపాటు ప్రసంగించిన నిర్మలా సీతారామన్.. ఈ ఏడాది ద్రవ్యలోటు 6.9గా ఉంటుందని అంచనా వేశారు.ఇక రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి వడ్డీ రహిత రుణ పరిమితిని రూ. లక్ష కోట్లకు కేటాయించినట్లు పేర్కొన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కీలకాంశాలు

తరువాయి 7 లో..

## వచ్చే వందేళ్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది

### ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వచ్చే వందేళ్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. నాలుగు ప్రధాన సూత్రాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన జరిగింది. 1. ప్రధాని గతిశక్తి యోజన 2. సమీకృత అభివృద్ధి 3. అభివృద్ధి

తరువాయి 2లో..

## కేంద్ర బడ్జెట్ నిరుత్సాహపరిచింది

### ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ: ఈ బడ్జెట్ బూస్టర్‌లా ఉంటుందను కున్నామని.. అనుకున్నంత ఆశాజనకంగా లేదని వైఎస్సా ర్‌సీపీ ఎంపీలు అన్నారు. మంగళవారం ఢిల్లీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి కేంద్ర బడ్జెట్‌పై మీడియా సమావేశం లో మాట్లాడుతూ "నదుల అనుసంధానం ఆహ్వానించతగ్గ పరిణామం. బడ్జెట్‌లో వృద్ధిరేటు 9.2 శాతమన్నారు, అభినంద నీయం. 6.9 నుంచి 6.4 వరకు లోటు తగ్గిస్తామన్నారు. గతంలో పోలిస్తే 35 శాతం మూలధన వ్యయం పెరిగిందని" ఎంపీ అన్నారు."ఎఫ్ఆర్‌బీఎం పరిధి కేంద్రానికైనా.. రాష్ట్రానికైనా ఒకటే. కేంద్రం ఆ పరిధి దాటవచ్చు.. రాష్ట్రాలు దాటకూడదు అంటున్నారు. ఇది ద్వంద్వ ప్రమాణాలకు

తరువాయి 2లో..






## 66వ వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ కు సన్మానం



గాజువాక : (విజయభాను న్యూస్ ): రాష్ట్ర మైనార్టీ హజ్ కమిటీ సభ్యులుగా నియమితులైనందున సందర్భంగా 66వ వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ కు సన్మానం జరిగింది. మంగళవారం వార్డు పార్టీ కార్యాలయంలో వైస్సార్సీపీ మహిళ నాయకురాలు ఉమాదేవి ఆధ్వర్యంలో డీసీయం చైరపర్సన్ పల్లా చినతల్లి,రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్ ఎం డి గౌస్ ముఖ్యఅతిథిగా పాల్గొని గంగులూరి రోజారాణి అధ్యక్షతన ఇమ్రాన్ గారికి సన్మానం చేసి నిరుపేద మహిళలకు సుమారు 50మందికి చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరి,రామలక్ష్మి,పేరం రామకృష్ణారెడ్డి,కరణంవేణుగోపాల్,దుబాయ్ బాషా, షఫీ,షేక్ ఆశ,వరలక్ష్మీ,ఫాతిమా, లక్ష్మి,మేరీ,షకీలా,తదితర సీనియర్ నాయకులు మహిళలు గాజువాక వైస్సార్సీపీ నాయకులు, మహిళ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవిఎంసి కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎపిఎస్ఇజెడ్ జాయింట్ కమిషనర్




విశాఖపట్నం ( విజయభాను న్యూస్ ): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశను సోమవారం ఎపిఎస్ఇజెడ్ జాయింట్ కమిషనర్ పి.ఎ. ప్రవీణ్ కుమార్, ఐ.ఆర్.ఎస్. మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ - 2022 పై సలహాలతో పాటూ నగరాభివృద్ధిపై చర్చించారు.

మొదటి పేజీ తరువాయి

## కేంద్ర బడ్జెట్ నిరుత్సాహపరిచింది

దారి తీస్తుంది. మూలధన వ్యయం పెంపును స్వాగతిస్తున్నాం. వివిధ పథకాలకు సంబంధించి కేంద్రం ఫిక్స్ చేస్తున్న ఫార్ములా ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌కు సరైన న్యాయం జరగడం లేదు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి. జీఎస్టీ నష్టపరిహారం మరో ఐదేళ్ల పాటు కొనసాగించాలి. ఫైనాన్స్ కమిషన్ ఫార్ములా వల్ల ఏపీకి అన్యాయం జరుగుతుందని" విజయసాయిరెడ్డి అన్నారు.

నదులు అనుసంధానం చేస్తామనడం మంచి పరిణామం. పీఎం గతిశక్తితో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామన్నారు. ఉద్యోగాల భర్తీపై బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనా లేదు. ఎంఎస్‌పీకి న్యాయబద్ధతపై బడ్జెట్‌లో ప్రస్తావన లేదు. సేవా రంగంలో గ్రోత్ లేదని ఆర్థిక సర్వే చెబుతోంది. ప్రభుత్వం రంగ సంస్థల అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నామని" ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు.

## వచ్చే వందేళ్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది

ఆధారిత పెట్టుబడులు 4. పరిశ్రమలకు ఆర్థిక అండ ఈ అంశాలను ఆధారంగా చేసుకుంటూ బడ్జెట్ రూపొందించాము. దేశ యువత ఉజ్వల భవిష్యత్‌కు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుంది. ఉద్యోగాలు, మౌలిక వసతులు, అభివృద్ధి ప్రాతిపదికన ఈ బడ్జెట్ రూపొందించింది. ఈ బడ్జెట్‌లో భారత రక్షణకు పెద్దపీట వేశాం. బడ్జెట్‌లో మహిళల కోసం మిషన్ శక్తి, వాత్సల్య, సక్షమ్ అంగన్‌వాడీల రూపకల్పన వంటి 3 ప్రత్యేక పథకాలు తీసుకొచ్చాం. గంగానది తీర రాష్ట్రాల్లో సహజసిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం. దేశ ఆర్థిక వ్యవస్థ సరైన దిశలోనే ప్రయాణిస్తోంది. అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుంది. నవశకానికి నాంది పలికేలా ఈ బడ్జెట్ ఉంది' అని ప్రధాని నరంద్ర మోదీ అన్నారు.

## మధురవాడ లో సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు



మధురవాడ (విజయభాను న్యూస్) : ప్రజా రవాణా భద్రత చర్యల్లో బాగంగా నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని నియంత్రించడం, ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా నివారణ చర్యల కోసం వివిధ ట్రాఫిక్ జంక్షన్ల వద్ద సిగ్నల్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని ఏ డి సిపి ఆదినారాయణ స్పష్టం చేస్తున్నారు. మధురవాడ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన సిగ్నల్స్ పాయింట్ ను ఆయన మంగళవారం ప్రారంభించారు. జాతీయ రహదారికి సమీపంలో ఉన్న చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూలు కి వెళ్లే సమయంలో తిరిగి ఇంటికి వెళ్లే సమయాలలో ఈ సిగ్నల్స్ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ మహా నగరం విశ్వ నగరం దిశగా దినదినాభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వాహనాల రద్దీతో పాటు ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతున్న దృష్ట్యా వాహనాల రద్దీని క్రమబద్ధీకరించి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కార్షెడ్ మరియు కొమ్మాధి కూడలిలో ఏర్పాటు చేసిన బస్ స్టాప్ లను పరిశీలించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడిసిపి ఆదినారాయణ, ట్రాఫిక్ ఏసిపి కుమార్ స్వామీ , నార్త్ ట్రాఫిక్ సిఐ టి వి విజయ్ కుమార్ , ఎస్ఐ మురళీ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజాలు



మధురవాడ: మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు పై వెలసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో క్షేత్ర పాలకుడిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో పుష్య మాసం అమావాస్య సందర్భంగా మంగళవారం ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, హరిస్వామి, పట్నాల మూర్తి శర్మ ఆధ్వర్యంలో పంచామృత సుగంధ జలాభిషేకం అనంతరం సుంధూరార్చన, తమలార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని పిఠాపురం కోలని ప్రాంతానికి చెందిన పార్వతీశం భక్తులకు భోజనాలు ఏర్పాటు చేసారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిళ్లా రమణ, పోతిన రాంబాబు, గుజ్జారి సింహాచలం తదితరులు పాల్గున్నారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి




గాజువాక (విజయభాను న్యూస్ ): గాజువాక జోన్ పరిధిలో 71 ,72, వార్డుల్లో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మి శ,అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) లు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. 71 వార్డు వై ఎస్ ఆర్ సి పి ,కార్పొరేటర్ రాజానా రామారావు , 72 వ వార్డు కార్పొరేటర్ స్టాలిన్ వార్డులోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తోకాడ స్మశాన వాటిక అభివృద్ధి, వీధి స్తంబాలు వేయాలని, కాలువలు కల్వర్టులు, వార్డ్ సచివాలయా బిల్డింగ్ , అంగన్వాడి బిల్డింగ్ లు తోకాడలో నిర్మించాలని కోరారు. ముందుగా 71 వార్డు 72వ వార్డులలో. స్వచ్ఛ సర్వేక్షన్ ప్రచారం,స్థానిక సమస్యలపై జీవీఎంసీ కమిషనర్, విస్తృత పర్యటన చేశారు.

ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో తోకాడ పౌర సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కంటి మహంతి గోవిందరావు, టిప్ టాప్ ప్రసాద్, సంఘ సభ్యులు రవి కిషోర్, వి జనార్ధన్ , జోనల్ కమిషనర్, ఈ ఈ, టౌన్ ప్లానింగ్ ఏ సి పి రమణ మూర్తి, జివిఎంసి సిబ్బంది తో పాటు రెండు వార్డు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, హౌస్ ఓనర్స్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్మికులకు కనీస వేతనం పదిహేను వేలు ఇవ్వాలి



మధురవాడ (విజయభాను న్యూస్ ) : ఆశ కార్మికులు సమస్యలు పరిష్కారం చెయ్యడంతో పాటు,ఉద్యోగులకు పి అర్ సి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం మధురవాడ పి హెచ్ సి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకరత్నం,కార్యదర్శి విజయ మాట్లాడుతు ఆశ కార్మికులకు కనీస వేతనం పదిహేను వేలు ఇవ్వాలనీ కోరారు. ఆశ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.రి టైర్మెంట్ బెన్ ఫిట్ గా 5లక్షలు మంజూరు చేయాలని అలాగే వీధులలో ప్రమాదాలు జరిగి, గాయపడిన, మరణించిన కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కోవిడ్ తో మరణించిన ఆశాలకు 10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వైద్య అధికారి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి శాంతి,ఎం పార్వతి,కే ధనలక్ష్మి,బి పార్వతి,లక్ష్మి,సుధ.డీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## డా. మోహన్ కు మరో జాతీయ స్థాయి పురస్కారం



శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : శ్రీకాకుళం గ్రామీణ మండలం లో గల పెద్దపాడు ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న డా . గుండబాల .మోహన్ కు భారతదేశం హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ వారు జాతీయ స్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యా యుడిగా పురస్కారం తనకు లభించిందని ఈ సందర్భంగా తెలిపారు, తనకు ఈ పురస్కారాన్ని అందజేసిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ జాతీయ స్థాయి డైరెక్టర్ అయినా కె. శ్రీకాంత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ పురస్కారం తనకు వర్చువల్ విధానం ద్వారా ప్రధానం చేశారని ఈ సందర్భంగా తెలిపారు, తనకు ఈ పురస్కారం తాను పనిచేస్తున్న పాఠశాలలో బాల బాలికలు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని వారికి మెడల్స్ లభించినందుకు గాను ఈ పురస్కారం అందజేశారని తెలిపారు. తనకు లభించిన ఈ పురస్కారం పట్ల తాను గ్రామ పెద్దలు, శ్రీకాకుళం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ సభ్యులు అయినా యమ్. వి. రమణ యమ్. సాంబమూర్తి , నిర్మల్ కృష్ణ, బడి. రమణ, బి. నారాయణ, తవిటయ్య, హరి, వై. వి .పోలినాయుడు, సతీష్ రాయుడు, హరీష్ రాయుడు, ఎమ్మెస్సీ. శేఖర్, మాధవరావు, పురుషోత్తం, రాజారావు, సుశీల, రోజా, బి. రమేష్ ఎల్ .దిలీప్, వై. రామారావు, కె .నరేష్, సిహెచ్. రాజేశ్వరి, సిహెచ్. శ్రీనివాసరావు, మధు ,బాలకృష్ణ శ్రీకాకుళం జిల్లా జిల్లా క్రీడా ప్రాధికార క సంస్థ అధికారులైనా బడి. శ్రీనివాసరావు, డాక్టర్. కె .శ్రీధర్, పెద్దపాడు వెయిట్ లిఫ్టింగ్ కోచ్ అప్పన్న, కుస్తీ ఆటలు కోచ్ బీ గోవిందు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలియో రహిత దేశం కలలను సాకారం చేయడమే లక్ష్యం

### - పద్మశ్రీ డాక్టర్ ఆదినారాయణ కు సత్కరించిన మాజీ మంత్రులు గంటా, బండారు



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : వేలాది మంది పోలియో బాధితులకు వైద్య సేవలందించి, వారు నడవగలిగేలా చేసిన డాక్టర్ సుంకర వెంకట ఆదినారాయణరావుకు ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డు లభించినందుకు ఆయన నివాసానికి వెళ్లి సత్కరించిన మాజీ మంత్రులు గంటా శ్రీనివాస రావు , బండారు సత్యనారాయణ మూర్తి, టిడిపి నాయకులు లాలం భాస్కర్.

ఈ సందర్భముగా గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ డాక్టర్ ఆదినారాయణరావు పోలియో రహిత భారతదేశం కలలను సాకారం చేయడమే లక్ష్యంగా ఆయన వైద్యరంగంలో సేవలందిస్తున్నారని వేలాది మంది పోలియో బాధితులకు సేవలందించారని కొనియాడారు. ఆదినారాయణరావు స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుండి విశాఖ స్థిరపడి పోలియో వ్యాధిగ్రస్తుల పాలిట దైవంగా పేరుపొందిన ఆయన తన వైద్యసేవల ద్వారా దేశ, విదేశాల్లో పేరుపొందారని గతంలోనూ ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకుని నేడు విశాఖ నగరానికే వన్నె తెచ్చారని గంటా ఈ సందర్భంగా అన్నారు. ఈ వయస్సు లో కూడా ఆయన విశాఖలో ప్రీ పోలియో సర్జికల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీగా ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నందున గంటా కొనియాడారు.



## సీసీ రోడ్లు, వాకింగ్ ట్రాక్ కు శంకుస్థాపన చేసిన నగర మేయర్






విశాఖపట్నం, (విజయభాను న్యూస్ ): నగరంలో ఉన్న ప్రతి పార్కును అభివృద్ధి చేస్తామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. మంగళవారం ఆమె 8వ జోన్ 98వ వార్డు పరిధిలోని షిప్ యార్డ్ కాలనీలో నక్షత్ర వనంలో పంచతత్వ వాకింగ్ ట్రాక్, సి సి రోడ్లుకు పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు, వార్డు కార్పొరేటర్ పి.వి. నరసింహతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఈ నక్షత్ర వనంలో రూ.12.20 లక్షల అంచనా వ్యయంతో వాకింగ్ ట్రాక్ ను, రూ. 9.70 లక్షల సి సి రోడ్లును అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. నగరంలో ఉన్న ప్రతీ పార్కును అభివృద్ధి చేస్తామని, ప్రతి వార్డులో ఒక పార్కుతో పాటు వాకింగ్ ట్రాక్ లు ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పార్కు అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని తెలియజేశారు. వార్డులో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని వార్డు అభివృద్ధి పథంలో ప్రతి అంశం పొందుపరిచి అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామన్నారు.

స్థానిక శాసనసభ్యులు అదీప్ రాజు మాట్లాడుతూ నా నియోజకవర్గంలోని ప్రతి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేషన్ నిధులు నుండే కాకుండా ఎం.ఎల్.ఎ నిధుల నుండి కూడా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వార్డులో కనీస అవసరాలైన త్రాగునీరు, విద్యుత్తు, రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, హాస్పిటల్స్ మొదలైనవి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీధర్, స్థాయి సంఘం సభ్యులు ముమ్మన దేవుడు, 8వ జోన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యల పై విఎంఆర్డీఏ కమిషనర్ ను కలిసిన భాజపా నాయకులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆధ్వర్యంలో పలు సమస్యలపై విఎంఆర్డీఏ కమిషనర్ ను కలిసిన భారతీయ జనతా పార్టీ నాయకులు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇండిపెండెంట్ డైరెక్టర్ కాశీ విశ్వనాధ రాజు, బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ జిల్లా ఇంచార్జ్ ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీరంగం దానేష్.

1 - కరోనా కారణంగా లాక్ డౌన్ విధించిన సందర్భంలో కైలాసగిరి ప్రజల సందర్శన నిలిపి వేసినందున కైలాసగిరి కొండపై గల రెస్టారెంట్లు, పలు దుకాణాలు మూసి వేయడం జరిగిందని, ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకొని ఆ యొక్క కాలంలో వాటి యొక్క నెలవారీ అద్దెలను మినహాయింపు ఇవ్వాలని, మిగిలిన కాలంలో కూడా వ్యాపారాలు సరిగా నడవనందున చెల్లించాల్సిన అద్దెలను వాయిదా పద్ధతిలో చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్‌కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

2 - విశాఖ ఉత్తర నియోజక వర్గం ధర్మా నగర్ నందు గతంలో విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా ఉండగా వారి నిధులతో నిర్మించి నటు వంటి విఎంఆర్డీఏ కమ్యూ నిటీ హాల్ ను అత్యధిక ధర 23.13లక్షలు జిఎస్‌టికి ఆక్షన్ వేస్తుండటంతో చుట్టు పక్కల ఉన్నటువంటి సామాన్య ప్రజ లకు అద్దె ధర అందు బాటులో ఉండదని ఆక్షన్ ను నిలిపివేసి విఎంఆర్డీఏ ఆధ్వర్యంలోనే నడిపి ఐదు నుంచి పది వేల లోపు అద్దెకు నడపాలని కోరడం జరిగింది. దానికి కమిషనర్ స్థానిక పరిస్థితుల గురించి దళితవాడలో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్ గురించి అడిగి తెలుసుకొని తన వంతు ప్రయత్నం చేస్తానని తెలియజేయడం జరిగింది.

3- కైలాసగిరి కొండపై ఉన్నటువంటి వెంకటేశ్వర నామాలు యొక్క లైటింగ్ చాలాకాలంగా పని చేయడం లేదని కమిషనర్ కి తెలియజేయగా వెంటనే స్పందించి సంబంధించిన అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి ఆ యొక్క మరమ్మతుల పనులు వెంటనే మొదలు పెట్టడం జరుగుతుందని ఈ నెల 20వ తారీకు లోపు పూర్తి అయ్యేందుకు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.

పై సమస్యలన్నిటికీ సానుకూలంగా స్పందించి తగు సమాచారం ఇచ్చిన కమిషనర్‌కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేయాలి

## బహుజన ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బొట్టా నాగరాజు



ఐక్యవేదిక సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేయాలని బహుజన ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బొట్టా నాగరాజు అన్నారు.

బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో గొలుగొండ మండలంలో సుమారు 100 మంది తో సమావేశం నిర్వహించారు. ఈ సభకి ఎస్.వీర బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు బట్టా నాగరాజు సంఘ యొక్క ఆశ యాలు లక్ష్యాలు వివరించడం జరిగింది.

రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేయాలని సమావేశంలో తీర్మానిం చడం జరిగింది. ఈ కార్య క్రమంలో కళ్యాణ, చిరంజీవి, గంగాధర, చలపతి, రాధాకృష్ణ, అప్పా రావు, సంజీవ, పెదబాబు, రమణ పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ భీమిలి జోన్ మూడో వార్డ్ స్థానిక పోలీసు స్టేషన్ కు దగ్గర ప్రభుత్వం జూనియర్ కళాశాల సమీపంలో ఉన్నటువంటి హనుమంతుని ఆలయంలో ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని స్థానికంగా ఉన్నటువంటి వినోద్ అనే వ్యక్తి తన మనుషులు రవికిరణ్ (జాన్) శ్రావణ్ అనే వారిచేత ధ్వంసం చేయించడంతో వారిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ కి భారతీయ జనతాపార్టీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసారు.ఈ దుశ్చర్య వలన హిందువులుగా మా మనోభావాలు దెబ్బ తిన్నాయని, కాబట్టి వెంటనే ఆ స్థానంలో హనుమంతులు వారి విగ్రహాన్ని వెంటనే పునః ప్రతిష్టించి మా మనోభావాలను గౌరవించి శాంతి భద్రతలను రక్షించాలని పోలీసు వారికి బి జే పీ నాయకులు తెలియజేశారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో మత్స్యకార సెల్ జిల్లా కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, మండల అధ్యక్షురాలు కంటుభుక్త సునీత, మండల ప్రధాన కార్యదర్శులు బూర అశోక్ కుమార్, సారిక సన్యాసి రావు, ధార్మిక సెల్ సభ్యులు ఫణీంద్ర, విశ్వహిందూ పరిషత్ సభ్యులు శర్మ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఏర్పాటు

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఈ మేరకు మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులంతా మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాచపల్లి కార్యదర్శి నాగేశ్వరరావును అధ్యక్షుడిగాను, ఉపాధ్యక్షుడిగా కొండలఅగ్రహారం కార్యదర్శి సంతోష్, ప్రధాన కార్యదర్శిగా జంగాలపల్లి కార్యదర్శి వి.దుర్గాగణేష్, సహాయ కార్యదర్శిగా బూరుగుపాలెం కార్యదర్శి గంగరాజు, ట్రెజరర్‌గా గిడుతూరు కార్యదర్శి జ్యోతిరాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కరోనా పట్ల నిర్లక్ష్యం వద్దు

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : కరోనా లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కరోనా లక్షణాలు ఉంటే వెంటనే 104కు ఫోన్ చేసి రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ మాస్కులు ధరించడంతో పాటు భౌతిక దూరం పాటించాలన్నారు.

# పలకజీడి బాలుడి అదృశ్యం



సూరిబాబు

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం యు.చీడి పాలెం శివారు పలకజీడి గ్రామానికి చెందిన కెచ్చలి సూరిబాబు(17) కనిపించడం లేదని తండ్రి అప్పలస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మంప ఎస్సై లోకేష్‌కుమార్ తెలిపారు. తాపీమేస్త్రీగా పని చేసేందుకు తూర్పుగోదావరి జిల్లా యార్లగెడ్డకు చెందిన బట్టా రమణతో సంక్రాంతి ముందు ఇంటి నుంచి వెళ్లిన సూరిబాబు ప్రత్తిపాడులో రమణను వదిలి వెళ్లాడ న్నారు. అనంతరం ద్విచక్ర వాహనం దొంగతనం చేస్తూ పట్టుబడటంతో అక్కడ వారు కొట్టినట్లు తెలిసిందన్నారు. అనంతరం సూరిబాబు అదృశ్యమయ్యారని అతని తండ్రి అప్పలస్వామి ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఆశ వర్కర్లకు రూ.15వేలు వేతనం ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

కొయ్యూరు (విజయభాను న్యూస్): ఆశ వర్కర్ల గౌరవ వేతనం రూ.15వేలకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పీఆర్సీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం, కంఠారం, కేడిపేట పిహెచ్‌సిల్లో వైద్యాధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై.అప్పలనాయుడు మాట్లాడుతూ సిహెచ్‌డబ్ల్యూలను ఆశలుగా మార్చాలన్నారు. బకాయి జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. ఆశ వర్కర్లకు రూ.15వేలకు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పీఆర్సీ సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్‌లు అమలు చేయాలన్నారు. పనిభారాన్ని తగ్గించాలన్నారు. వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్ ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు చెల్లించాలన్నారు. కోవిడ్ కాలంలో మరణించిన ఆశలకు ఒక్కొక్కరికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. 10లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సూరిబాబు, బి.రత్నకుమారి, సావిత్రి, ఎస్.కాంతం, ఎ.దేవుడమ్మ, అచ్చియమ్మ, జి.లక్ష్మి, ఆశ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్ర విశ్వకళా పరిషత్‌లో

# డా.ఎండ్లూరి సుధాకర్ సంస్మరణ సభ



ఆంధ్రాయూనివర్సిటీ (విజయభాను న్యూస్) : బహుముఖ ప్రజ్ఞాశాలి, సాహితీవేత్త, విమర్శకులు, కవి, అనువాదకులు అయినటువంటి కీర్తిశేషులు ఆచార్య. డాక్టర్.ఎండ్లూరి సుధాకర్ సంస్మరణ సభ కార్యక్రమం ఆంధ్ర విశ్వకళా పరిషత్ తెలుగు విభాగంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత విశ్రాంత ఆచార్యులు డాక్టర్. సజ్జ యోహాన్ బాబు వహించారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల గురించి ఎన్నో కవితలు రచించిన గొప్ప కవిగా పేర్కొన్నారు .సుధాకర్ జీవితం చాలా ఆదర్శమైనదిఅని తన కలం ద్వారా పాఠకులను ఎప్పుడు తట్టి లేపుతారు అని చివరిక్షణం వరకు సాహిత్య సేవలోనే ఉన్నారని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో ఆచార్యులు గాఉంటూ గుండె పోటుతో తుది శ్వాస విడిచారు అని వారు లేని లోటు తీరనిది అని, వారి మధ్య ఉన్న స్నేహసంబంధాన్ని తెలియ చేసారు., ఈ కార్యక్రమానికి తెలుగు అధ్యాపకులుడా.బూసి వెంకట స్వామి ఎండ్లూరి దళిత స్పృహ ని విశ్లేషించడం మేగాక స్మృతి కవితలు చదివి విద్యార్థులకు వినిపించారు. ఆచార్య. డా.అయ్య సీతారత్నం మాట్లాడుతూ గొప్ప ఆలోచనా మూర్తి, మృదు మధుర ప్రాసంగికులు తన రచనల ద్వారా ఎంతో చైతన్యం కలగచేసారని, సాహితీ సంస్కారం కుటుంబానికీ సమాజానికీ అందించారని చెప్పారు.అలాగే కథయానాం రచయితలు సభలో మొదలగువాటిలో సాహిత్యానుబంధం, ఆయన అందించిన ప్రోత్సాహం తలచుకొన్నారు. అనుభవాలను పంచుకున్నారు, డా.శ్రీ.యోగి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గొప్ప కవి సుధాకర్ గారు ఇంత తక్కువ కాలము వుండి ఎన్నో గొప్పరచనలు చేసి మన మధ్య లేకపోవడం ఎంతో విచారకరం అని అన్నారు, డా.ఈశ్వమ్మ, రత్నశేఖర్, లావణ్య మొదలగు తెలుగు అధ్యాపకులు ఎండ్లూరి కవిత వైభవన్నీ వారి రచనలు వివరించారు. ఈ సభ కార్యక్రమన్ని తెలుగు శాఖ ఎం.ఏ విద్యార్థులు డి.సూరిబాబు మరియు ఎం.రాఘవగణేష్ కుమార్ తదితర విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే విజయనగరం విశ్రాంత జాయింట్ కలెక్టర్ కవి గోవర్ధన్ మరియు పరిశోధక విద్యార్థులు, సాహితీ మిత్రులు పాల్గొన్నారు. చివరిగా వందన సమర్పణతో ఈ కార్యక్రమము ముగిసింది.

# ఆంజనేయ స్వామి విగ్రహం ధ్వంసం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమునిపట్నం చిన్న బజార్ కాలేజీ రోడ్ లో ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయంలో ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహాన్ని సోమవారం అర్ధరాత్రి ధ్వంసం చేసారు. మంగళ వారం ఉదయం స్థానికులు చూసి ఆలయ నిర్వాహకులుకు లచ్చు బుగత.రామకృష్ణ చెప్పారు. ఆయన పోలీసులుకు సమాచారం అందించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏసిపిసిహెచ్ శ్రీనివాసరావు సిఐ జీ.వి.రమణ తెలిపిన వివరాలు ప్రకారం స్థల వివాదం కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ దుర్ఘటన జరిగిందని తెలిపారు. పిర్యాదు ప్రకారం నిందితుడు వినోద్ ను అరెస్ట్ చేశామని తెలిపారు.

## ఏయూ వెబ్‌సైట్‌లో

### బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ వివరాలు

ఏయూ(విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ (S.III(1)/3519/ 99(404A) Dated : 31-07-2021)లో సూచించిన విధంగా దరఖాస్తు రుసుము చెల్లించని దరఖాస్తు దారుల వివరాలు ఏయూ వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు పరిపాలనా విభాగం డిప్యూటి రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. రుసుము చెల్లించని దరఖాస్తు దారులను అనర్హులుగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు.పూర్తి వివరాలకోసం ఏయూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

# ఏరియా ఆసుపత్రిలో ల్యాండ్ లైన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే చర్యలు

## ఎమ్మెల్యే దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన ఛైర్ పర్సన్ ఆదిలక్ష్మి



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ దంపతులకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపేందుకు వైఎస్ఆర్ సీపీ శ్రేణులు ఉత్సాహాన్ని కనబరిచారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి , వైస్ ఛైర్మన్ గొలుసు నరసింహమూర్తి తో పాటు పలువురు కౌన్సిలర్లు, కౌన్సిల్ సభ్యులు ప్రత్యేకంగా పూలదండలు తీసుకొనివచ్చి, దంపతుల చేత మార్పించారు. కేక్ కట్ చేయించి తినిపించారు. స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్ లు విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తులో నర్సీపట్నం లో ఎమ్మెల్యే ని మంత్రిగా చూడాలని ఉందని అన్నారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ....

ఏరియా ఆస్పత్రిలో అత్యవసరంగా ల్యాండ్ లైన్ ఏర్పాటు చేయడం ద్వారా సమాచారాన్ని అందరికీ అందుబాటులోకి తేవచ్చు అని ఆయన తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఈ సౌకర్యాన్ని మెరుగుపర్చాలని, అందుబాటులోకి తేవాలని వైస్ ఛైర్మన్ గొలుసు నరసింహమూర్తి కి సూచించారు.

# బాలిక ఆత్మహత్య ఘటన చాలా దురదృష్టకరం




బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర బీజేవైఎం మహిళానేత మల్లీశ్వరి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విజయవాడలో జరిగిన బాలిక ఆత్మహత్య ఘటన చాలా దురదృష్టం కరం అని, దోషులు ఏ పార్టీ వారు అనేది ముఖ్యం కాదని, ఏ పార్టీ వారైనా ఎంతటి వారైనా శిక్ష పడాలని అన్నారు. మొన్న నిర్భయ నిన్న దిశ ఇలా చట్టాలు పెడితే సరిపోదు. వాటి అమలు కూడా నిష్పక్షపాతంగా జరగాలని, ఇంకా ఎంతమంది ప్రాణాలు బలి అవ్వాలని అన్నారు. మహిళ అర్ధరాత్రి తిరగిన నాడు అసలైన స్వతంత్రం అని గాంధీ అన్నారు. అర్ధరాత్రి సంగతి తర్వాత పట్టపగలు కూడా రక్షణ కరువవుతోందని తెలిపారు. ఇరు పార్టీల వాళ్ళు ఒకరిమీద ఒకరు బురద జల్లు కోవడం మాని ఆడవాళ్ళ మీద జరిగే అఘాయిత్యాలను కట్టడి చెయ్యాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# మండలానికి 12 సెల్ టవర్స్ మంజూరు

## ఎస్ఐ కరకరాము



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండల పరిధిలో ప్రతీ ఒక్కరికీ సేల్ సేవలు అందు బాటులో తీసుకు రావడానికి పోలీస్ శాఖ విశేషంగా కృషి చేస్తుంది. ఇందులో భాగంగా అనంతగిరి మండలానికి 12 సెల్ టవర్స్ మంజూరు అయ్యాయి. మండల మారుమూల గ్రామాలనింటికి సెల్ సేవలు అందు బాటులోకి వస్తాయని ఎస్,ఐ కె రాము తెలిపారు. అయా గ్రామస్తుల కోరిక మేరకు టవర్ల నిర్మాణానికి గ్రామాలు ఎంపిక చేశామన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లిషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.

## మ్యాక్స్ క్యాబ్ లకు గ్రీన్ టాక్స్, లేబర్ టాక్స్ రద్దుచేయాలి

### - సిఐటియు ర్యాలీ




గ్రేటర్ విశాఖ (విజయభాను న్యూస్) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవలె పెంచిన గ్రీన్ ట్యాక్స్, లేబర్ ట్యాక్స్ వలన సామాన్య, బడుగు, బలహీ వర్గాల మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు, ఓనర్లపై పెను భారం పడుతున్నది. 6 సం?ల దాటిన వాహనాలపై ఈ భారం వేశారు. దీనిని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం సీఐటీయూ నాయకత్వం అధికారులను కలిసి వినతిపత్రం అందజేసారు.

ఈ సందర్భంగా విశాఖ జిల్లా మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్క్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బి జగన్ మాట్లాడుతూ గ్రీన్ టాక్స్ పేరుతో ఆరు సంవత్సరాలు దాటినా వాహనాలకు 200 రూపాయలు వున్నా టాక్స్ రూ.4000/-ల నుండి రూ. 6000/- ల వరకు పెంచారన్నారు. ఈ ట్యాక్స్ లు వాహనదారులు చెల్లించుకోలేనివి కనుక వీటిని తక్షణమే రద్దుచేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్ డబ్ల్యుఎఫ్ ఐటియు) విశాఖపట్నం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగాయి. ఇతర ఆన్లైన్ ఫెనాల్టీలు డ్రైవరు తెలియకుండా ఆర్టీవో అధికారులు ఎడాపెడా వాయిస్తున్నారు. రోజా కష్టపడి తెచ్చిన డబ్బులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్న పన్నులకే సరిపోతున్నది. కరెంటు బిల్లులు, చెత్తపన్ను, మురుగునీటి పన్ను, కొళాయిలకు మీటర్లు, కరెంటు ఛార్జీలు, ఇంటికి అద్దెలు, అస్థిపన్ను పెంపు రకరకాల పన్నుల భారం వేయడంతో మాలాంటి సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.

మరోవైపున డ్రైవర్లు బ్రేక్ చేయించినప్పుడు, ట్యాక్స్ కట్టినప్పుడు లేబర్ ట్యాక్స్ 1500 రూ?లు, గ్రీన్ టాక్స్ 6000 రూ.లు కట్టాలని లేకపోతే బ్రేక్ చేయమని చెపుతున్నారు. ఈ ట్యాక్స్లు మేము చెల్లించుకోలేమని, వీటిని తక్షణమే రద్దుచేయాలని, ఆన్లైన్ (ఈ-చలానాలు) ఫెనాల్టీలు తీవ్ర మానసిక ఇబ్బందులు గురిజేస్తుంది. దీనిని కూడా నిలుపుదల చేయాలని కోరారు. మోటార్ ట్రాన్స్ కార్మికులపై వేసే టాక్స్ భారాలు రద్దుచేయాలని జాతీయ సమ్మె 2022 మర్చి 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ర్యాలీ లో ఒ. ఈశ్వరరావు రమేష్ రెడ్డి,బి.ఈశ్వరరావు, శ్రీనివాసరావు, గోవిందరావు, పి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో ప్రతి మంగళవారం అష్టదళ పద్మారాధన కార్యక్రమం

అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో ప్రతి మంగళవారం నిర్వహించు అష్టదళ పద్మారాధన కార్యక్రమం మంగళవారం ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించడం జరిగింది.

తదుపరి ఈ మాసంలో నేడు మొదటి మంగళవారం అగుటవలన శ్రీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. జె .మాధవి, మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ కొల్లి సింహాచలం, ధర్మ కర్తలు, వంకాయల. మారుతీ ప్రసాద్, ఎం .అశోక్ కుమార్ ,బి .అనురాధ, ఎం .ధన లతా మరియు ఉభయ దాతలు దేవస్థాన వేదపండితులు ,అర్చకులు పాల్గొనడం జరిగింది.



## అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : స్థానిక ఎస్ సి జెడ్ పరిధిలోగల ఏషియన్ పెయింట్ లో మహేంద్ర టెక్ గుత్తేదారు వద్ద గత మూడు సంవత్సరాలుగా ప్రొడక్షన్ లో విధులు నిర్వహిస్తున్న 10 మంది కార్మికులను అక్రమంగా తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వైఎస్ఆర్ టియు ప్రధాన కార్యదర్శి చోడిపిల్లి అప్పారావు, వైసిపి నాయకులు మేరుగు అప్పలనాయుడు , సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ .రాము డిమాండ్ చేశారు .మంగళవారం వారు మేనేజర్ రవిచంద్రకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ మంది కార్మికులతో ఎక్కువ పని చేయాలని గుత్తేదారుడు కార్మికులతో ఒత్తిడి తేవడంతో నేను చేయలేను అన్న పాపానికి తోటి కార్మికుడికి అండగా నిలిచిన మిగతా తొమ్మిది మంది కార్మికులు మొత్తం పది మందిని రావద్దని ఆపేశారు. మూడు సంవత్సరా లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఆపడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ,కనీస వేతనాలు కార్మికులకు పనిభద్రత కల్పించాలన్నారు.

## ద్రోణంరాజు ఆశయాలను కొనసాగించాలి

### - వివేకానంద స్వచ్ఛంద సంస్థలో ద్రోణంరాజు శ్రీనివాస్ జయంతోత్సవాలు
### - రక్తదాన శిబిరం, వృద్ధులకు చీరలు, అన్నదాన కార్యక్రమం



వన్ టౌన్ (విజయభాను న్యూస్): మాజీ ఎమ్మెల్యే, మాజీ ఉడా చైర్మన్ స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ ఆశయాలు కొనసాగించేలా ప్రజలకు సేవ చేయాలని ఆయన జయంతి సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం స్థానిక వన్ టౌన్ లో ఉన్న వివేకానంద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివంగత ద్రోణంరాజు శ్రీనివాస్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, వైకాపా సీనియర్ నాయకులు బెహరా భాస్కరరావు, మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, ద్రోణంరాజు శ్రీవాత్సవ్ మరియు స్థానిక కార్పొరేటర్లు తో కలిసి ద్రోణంరాజు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.





విశాఖలో పలుచోట్ల ద్రోణంరాజు అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ వెనుక బడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కనకమహాలక్ష్మి ఆలయం సమీ పంలో యువనేత ద్రోణంరాజు శ్రీవాత్సవ ద్రోణం రాజు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అభిమానులు,నాయకుల కేరింతల మధ్య కేక్ కటింగ్ చేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్,జీవీఎంసీ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, వైసీపీ మహిళా నాయకు రాలు పేడాడ రమణికుమారి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని ద్రోణంరాజుకు ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం వివేకానంద స్వచ్చంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పలువురు నేతలు పాల్గొని ద్రోణంరాజు శ్రీనివాసరావు కు నివాళు లు అర్పించి ద్రోణం రాజు శ్రీనివాసరావు తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన రక్తదాన శిబిరంలో పలువురు అభిమానులు స్వచందంగా రక్తదానం చేసారు.అనంతరం పేదలకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!



### సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోద్రై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. గంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది.

దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

## ప్రభుత్వ స్థలం ఆక్రమణపై

# డ్వాక్రా మహిళలు ఆందోళన



గొలుగొండ(విజయభాను న్యూస్): గొలుగొండ గ్రామ పంచాయతీ శివారు గ్రామం శ్రీరాంపురం గ్రామంలో ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద 16 గ్రూపులకు చెందిన మహిళలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ స్థలంలో కొన్ని సంవత్సరాలుగా మహిళా సంఘాల సమావేశాలు నిర్వహిస్తున్నామని, అయితే ఈ మధ్య కొంత మంది స్థలాన్ని ఆక్రమించుకున్నారన్నారు. తక్షణమే ఆక్రమణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డిటి ఆనంద రావుకి వినతిపత్రం అందజేశారు.

# 5న మరిడిమాంబ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



దేవరాపల్లి (విజయభాను న్యూస్) : శ్రీ మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వచ్చే నెల 5న అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ముందు రోజు 4వ తేదీన హెూమం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 5న శనివారం ఉదయం 8.25 గంటలకు విగ్రహ ప్రతిష్ట జరుగుతుందన్నారు. 3వ తేదీన పాత అమ్మవారి ఆలయం వద్ద గ్రామస్తులంతా అమ్మవారికి పసుపు కుంకుమ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు.

## దుర్గమ్మతల్లి ఆలయం నిర్మాణానికి కోరాడ నాగభూషణ్‌రావు విరాళం

భీమునిపట్నం (విజయభాను న్యూస్): సేవ కార్యక్రమం లో ముందు ఉంటారు అనే మాటను మరొకసారి నిరూపించుకున్నారు కోరాడ నాగభూషణ్ రావు అతని తనయుడు కోరాడ నవీన్ కుమార్ చిల్లపేటలో కొత్తగా నిర్మించిబడుతున్న దుర్గమ్మ తల్లి దేవాలయంకి తమ వంతు సహాయం గా ఆలయ కమిటికి 50, 000 ధన సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిల్ల అప్పలసూరి రెడ్డి,చి ల్ల భాస్కర్ రెడ్డి, జే.శివరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు వారిని అభినందిస్తున్నారు.

## ఛలో విజయవాడకు వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులు

పాడేరు (విజయభాను) : నూతన పిఆర్‌సి సాధన కోసం, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్ కోసం రాష్ట్ర పీఆర్సీ సాధన కమిటీ పిలుపుమేరకు రేపు మూడవ తారీకున జరుగు చలో విజయవాడ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ లోని రెగ్యులర్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.గిరిజన ప్రాంత వైద్య ఉద్యోగుల సంఘం పాడేరు ఏజెన్సీ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సెట్టి నాగరాజు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ,ఔట్ ట్ సోర్సింగ్ డైలీ వేజ్ ఉద్యోగులందరూ కూడా పిఆర్సి సాధన, రెగ్యులరైజేషన్ సమాన పనికి సమాన వేతనం మొదలగు సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.రాష్ట్ర పిఆర్సి సాధన కమిటీ పిలుపుమేరకు విజయవాడకు మూడవ తారీఖు తరలి వెళ్తున్న తరుణంలో ఉద్యోగులందరూ కూడా ఎవరికి వారుగా వ్యక్తిగతంగా విజయవాడకు బయలుదేరాలని అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా విజయవాడలో నిరసన కార్యక్రమం తెలియజేయాల్సి ఉందని గిరిజన ప్రాంతంలోని ఉద్యోగులందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని , ఉద్యోగుల యొక్క సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగించాలని అన్నారు. మూడో తారీకు ధర్నా అనంతరం ప్రభుత్వం దిగిరాకపోతే ఏడవ తారీఖున జరగనున్న సమ్మెలో ఉద్యోగులు అందరూ పాల్గొని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకోవాలని ఉద్యోగులకు కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు కే లక్ష్మణ్ రావు, పాంగి వెంకటరమణ, బాలయ్య, రమేష్, గోవిందు పాల్గొన్నారు.

# ప్రమాదానికి పొంచి ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్



అరకులోయ (విజయభాను న్యూస్) మండల కేంద్రంలోని మ్యూజియం కు ఆనుకుని ఉన్న త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ ను రక్షణ కంచె లేక పోవటం ప్రమాదానికి అవకాశం ఉన్నాయని ట్రాన్స్ఫర్ ను ఆనుకొని పాదచారుల ఫుట్ పాత్ ఉండటంతో పర్యాటక కేంద్రమైన అరకు లోయ ట్రైబల్ మ్యూజియం ఎదురుగా రక్షణ లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండటం ఇటు పాదచారులకు భయాందోళన ఉన్నట్టు పలువురు పాదచారులు వాపోతున్నారు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎప్పటికైనా ఇట్టి రీతిగా ఉంటే ప్రమాదమేనని పలువురు ఆవేదన వ్యక్తపరిచారు స్తున్నారు ఇప్పటికైనా అనిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను రక్షణ కంచె వెయ్యాలని కోరుతున్నారు

# ఉత్తమ విఆర్ఓ సత్యవతికి సన్మానం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ఉత్తమ విఆర్ ఓ అవార్డు అందుకున్న సత్యవతిని మడుతూరు సచివాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.

73 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కలక్టరు చేతులు మీదుగా రెవిన్యూ శాఖలో ఉత్తమ విఆర్ఓ గా సత్యవతి అవార్డు అందుకున్నారు. ఈ సంద ర్భంగా విఆర్ ఓ సత్యవతిని సర్పంచ్ మోటూరు సంజీవ్, ఎంపిటీసీ జువ్వాల నాయుడు, వైసిపి నాయకులు తోట వెంకటేష్, కార్యదర్శి ఈశ్వర రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు కేటాయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండివైఖరి

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణం కోసం ఎంపీలు గళం విప్పాలి
- పేరుకే రాష్ట్రంలో సెంట్రల్ యూనివర్సిటీ,నిధులు తీసుకురావడంలో ప్రజా ప్రతినిధుల విఫలం
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి
- ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన గేటు ముందు ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన




అన్నవరం (విజయభాను న్యూస్) :పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు కేటాయించి నూతన భవనలు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన గేటు ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కుల్లాయస్వామి మాట్లాడుతూ విభజన చట్టంలో అనంతపురం జిల్లాకు కేటాయించిన సెంట్రల్ యూనివర్సిటీ ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు నిర్మాణాన్ని చేపట్టలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై మండిపడ్డారు.2016లో జిల్లాకు ఏర్పాటుచేసిన సెంట్రల్ యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం వాటాగా భూమిని మరియు ప్రహరి గోడ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారున్నారు..400ఎకరాలు భూమిని మాత్రమే కేటాయించి,, ప్రహరి గోడ నిర్మించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.. ప్రస్తుతం సెంట్రల్ యూనివర్సిటీ తరగతులను జెఎన్టియు ఇంక్యుబేషన్ కేంద్రంలో తరగతులు నిర్వహిస్తున్నారు..అక్కడ కూడా సరైన సౌకర్యాలు లేకుండా 400మంది విద్యార్థులును ఒక్కే భవనంలో తరగతులు చోపుతున్నారు తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కూడా సరిగా ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో అనంతపురం జిల్లాకు కేటాయించిన సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చే మూడు సంవత్సరాలు అయినా ఇంత వరకు సెంట్రల్ యూనివర్సిటీ ప్రహరీ గోడ నిర్మించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో ఉన్న ఎంపీలందరూ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో గళం విప్పి జిల్లాకు కేటాయించిన సెంట్రల్ యూనివర్సిటీకి నిధులను తీసుకువచ్చి తక్షణమే నూతన భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు..లేనిపక్షంలో దశల వారికి పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం చేపడతామని హెచ్చరించారు.. ఈ బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోతే,జిల్లా పర్యటనకు కేంద్ర మంత్రులు ఎపుడు వచ్చిన అడ్డుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ జగన్,లోకనాథ్, సాయి, విష్ణు, మంజునాథ్, చంద్ర, రాజేష్, మణికంఠ, శ్రీకాంత్,నవీన్, శ్రీధర్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## 58వ వార్డులోని ప్రాథమిక పాఠశాల

# అంగన్వాడీ కేంద్రాలను పరిశీలన



ములగాడ (విజయభాను న్యూస్) : 58వ వార్డులోని ఎదురువాని పాలెంలోని ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను పశ్చిమ తేదేపా ఎమ్మెల్యే ఈ గణబాబు మంగళవారం పరిశీలించారు. అక్కడి సదుపాయాలను, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించిన అనంతరం మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం పెరాలసిస్ కు గురైన టిడిపి సీనియర్ నాయకులు నక్క అప్పారావు, గిన్ని శివ రెడ్డి సతీమణి లను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని పశ్చిమ శాసనసభ్యులు గణబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు రామ్మోహన్ నాయుడు,కోరాడ శ్రీనివాసరావు, 58వ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతా బత్తుల శ్రీనివాస్, వై వి శ్రీను, గొనపు వెంకటరమణ, రాజేష్ రెడ్డి, బర్రి సూర్య ప్రకాష్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పుటేరులో చేపలు మృతిపై టీడీపీ ఆందోళన



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మత్స్యకార గ్రామమైన పూడిమడక ఉప్పుటేరులో పరిశ్రమల వ్యర్థాల వలనే చేపలు మృతి చెందాయని వెంటనే చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు అన్నారు. మంగళవారం ఆయన టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి చేపలు మృతిపై ఉప్పుటేరు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసి సభ్యులు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే నియోజక వర్గ టిడిపి కన్వీనర్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు, టిడిపి నాయకులు మేరుగు వెంకటరావు, మైలపల్లి మసేను, ఎరిపల్లి కోదండరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకే రోజు దేశవ్యాప్తంగా 73 స్టోర్స్ ను ప్రారంభించిన లెన్స్‌కార్ట్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారతదేశంలో శరవేగంగా వృద్ధి చెందుతున్న ఓమ్ని చానల్ ఐవేర్ బ్రాండ్ అయిన లెన్స్ కార్ట్ భారతదేశం లో 19 రాష్ట్రాలు, 46 నగరాల్లో 73 స్టో ర్స్ ను ప్రారంభించింది. 2022 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 400 స్టోర్స్ ను నెలకొల్పాలన్నది లెన్స్ కార్ట్ లక్ష్యం. ఇప్పుడు ప్రారంభమైన 73 స్టోర్స్ లో అత్యధికం తమిళనాడులోనే ఉన్నాయి. తమిళనాడులో 17, కర్నాటకలో 10, తెలంగాణ, కేరళలలో 6 చొప్పున నూతన స్టోర్స్ ప్రారంభమయ్యాయి.

దీంతో కంపెనీ ఈ ఏడాది ఫిబ్రవరిలో తన 1000వ స్టోర్ ప్రారంభానికి విజయవంతంగా కౌంట్ డౌన్ ప్రారంభించి నట్లయింది. లెన్స్ కార్ట్ సహ వ్యవస్థాపకులు అమిత్ చౌదరి మాట్లాడుతూ, ఒకే రోజు దేశవ్యాప్తంగా 73 స్టోర్స్ ను ప్రారంభించడం మాకెంతో ఆనంద దాయకం. ప్రజలు చూడడాన్ని, ప్రపంచాన్ని అనుభూతి చెందడాన్ని మార్చాలని లెన్స్ కార్ట్ భావిస్తోంది.

ఈ నూతన అవుట్ లెట్స్ ప్రారంభంతో, లెన్స్ కార్ట్ ఉత్పాదనలకు మరింత మంది యాక్సెస్ పొంద గలుగుతారు. 2027 నాటికి అంతర్జాతీయంగా 1 బిలియన్ ప్రజలకు చూపు సమస్యలు పరిష్కరించాలన్న ది మా లక్ష్యం. ఆ దిశలో ఇదొక సానుకూల ముందడుగు" అని అన్నారు.

## 8వ వార్డులో

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సింహాచలం (విజయభాను న్యూస్) : 98 వ వార్డులో పలు ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ పీ వీ నరసింహం ఆధ్వర్యంలో శంకు స్థాపన కార్య క్రమాన్ని చేపట్టగా ఈ కార్యక్రమానికి జివియంసి మేయర్ గొలగాని వెంకట హరికుమారి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ తదితరులు హాజరై కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా పీ వీ మాట్లాడుతూ తన జివియంసి నిధుల నుంచి షిప్ యార్డ్ లే అవుట్ పార్క్ కు 12 :20లక్షలతో పంచవటి పార్క్ సూర్యకాంతం లే అవుట్ లో 9:70 లక్షలతో రోడ్లు మరియు డ్రైనేజ్ వ్యవస్థను అభివృద్ధి పరుస్తున్నట్ట చెప్పారు ఈ కార్యక్రమంలో 98 వ వార్డు టీడీపీ పార్టీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు పట్నాల ధర్మరాజు మేక కాసు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గణేష్ దంపతులకు శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలియజేస్తున్న గొలుగొండ వైస్ ఎంపీపీ దంపతులు

గొలుగొండ (విజయభాను న్యూస్) నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్, కళావతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గొలుగొండ వైస్ ఎంపిపి జక్కు నాగమణి, జక్కు అప్పలస్వామినాయుడు దంపతులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి హామీతో మున్సిపల్ సిబ్బంది ఆందోళన విరమణ



యానాం (విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో పది నెలలుగా వేతనాలు అందక ఆందోళన బాట పట్టిన మున్సిపల్ సిబ్బంది పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి హామీతో మంగళవారం సాయంత్రం దీక్ష నిర్వహించారు. పుదుచ్చేరి వ్యాప్తంగా ఇటీవల కాలంలో మున్సిపల్ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా పలు రకాల ఆందోళనలు చేపట్టారు అందులో భాగంగా యానాం లో గత వారం రోజులుగా సిబ్బంది కార్యాలయం ముందు బైఠాయించి విధులను బహిష్కరించిన విషయం విదితమే అయితే పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పిలుపుమేరకు యానాం నుండి 15 మంది సిబ్బంది పుదుచ్చేరి బయల్దేరి వెళ్లారు మల్లాడి కృష్ణారావు సిబ్బంది సమస్యలు పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి తో పాటు సంబంధించిన మంత్రులు ఉన్నతాధికారుల ను కలిసి సమస్యలను వివరించారు ఎట్టకేలకు వేతనాలు చెల్లింపు బడ్జెట్లో ఆర్ ఇ ప్రవేశ పెట్టే విధంగా రంగస్వామి హామీ ఇవ్వడంతో దీక్ష విరమించి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపు



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి తేదీ 03.02.2022న జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, హౌట్ సోర్సింగ్, మహిళ ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్స్‌లి పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యోగులకు న్యాయ పరంగా ఇవ్వవలసిన బెనిఫిట్స్ సకాలంలో చెల్లించాలని డిమాండ్ తో చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లిచిలకలగెడ్డ,శివలింగపురం ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులను ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ శెట్టి.రాంబాబు, పుడిగి. దేముడులి తెలియ జేశారు. రాంబాబు మాట్లాడుతూ మండలంలో గల వివిధ శాఖల ఉద్యోగుల పాల్గొనాలని ఉద్యోగులకు రావలసింది సాధించాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తడబారికి. సుబ్బారావు, గుజ్జెల. కొండబాబు సమర్డి.రాజ్ కుమార్, బూర్జ బారికి.అమ్మరావు,శెట్టి. పరమేశ్వర రావు, నరాజి. మల్లేశ్వర రావులి మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రధాన డిమాండ్స్ :

1) పి.ఆర్.సి.ఫిట్ మెంట్ 27% మించి ప్రకటించాలి. 2) సి.పి.ఎస్. రద్దు చేయాలి. 3) పాత హెచ్. ఆర్.ఎ స్లాబ్స్ కొనసాగించాలి. 4) 5 సంవత్సరాల ఒకసారి పే రివిజన్ జరగాలి. పై డిమాండ్ తో చలో విజయవాడ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# పేదరిక నిర్మూలనకు పొదుపు సంఘాలు దోహదం



ములగాడ (విజయభాను న్యూస్) : పేదరికాన్ని నిర్మూలించి, సంపదను సృష్టించడానికి పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడతాయని ప్రభుత్వ పాలనా శాస్త్ర సీనియర్ అద్యాపకురాలు ఇ.పి.యస్-భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'అభివృద్ధిలో పొదుపు సంఘాల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ... పొదుపు సంయాల వల్ల మనం సాధికారత సాధ్యపడుతోందని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్ల మాట్లాడుతూ - మహిళల అభివృద్ధిలో పొదుపు సంఘాలు కీలక పాత్ర పోస్తున్నాయని, వారిలో చైతన్యాన్ని పెంచుతున్నాయని, వారికి క్రమక్రమంగా రాజకీయ భాగస్వామ్యాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథగా పాల్గొన్న పాలనా శాస్త్ర అద్యాపకు రాలు వై. అనసూయ దీవి మాట్లాడుతూ ఈ పొదుపు సంఘాల ఉద్యమం బంగ్లాదేశ్ లో ప్రారంభమైందని,అభివృద్ధికి కృషి చేసినందుకు గాను మహమ్మద్ యూనస్‌కు నోబుల్ ప్రైజ్ లభించిందనిఅన్నారు. ఈ సదస్సులో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు నిరాశాజనకంగా వుంది. కార్మిక సంఘాలు లేవనెత్తిన కోర్కెల పైన బడ్జెట్ స్పందించలేదు. కార్మిక, ప్రజా సంక్షేమ పథకాలకు ఎటువంటి కేటాయింపులు చేయలేదు. ఇపిఎస్ పెన్షనర్లు కోరుతున్న విధంగా కనీస పెన్షను ఊసేలేదు. మొత్తం జాతీయ సామాజిక సహాయ కార్యక్రమానికి కేటాయింపులలో ఎటువంటి మార్పులు లేకపోగా 2020-21 కంటే కూడా కేటాయింపులు తీవ్రంగా తగ్గాయి. పెట్రోలియం ఉత్పత్తులపై సబ్సిడీల ఎత్తివేత దాదాపు పూర్తిఅయ్యింది. అదే సమయంలో ఎస్ఐసి ప్రైవేటీకరణను ప్రకటించారు. ప్రభుత్వరంగ సంస్థలలో ప్రభుత్వ వాటాలను 65వేల కోట్ల రూ.ల మేర ఉపసంహరించి వాటిని ప్రైవేటీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వాలకు వాటి రాష్ట్ర స్థూల ఆదాయంలో అరశాతం మేర అప్పులు చెయ్యటానికి విద్యుత్ రంగంలో ప్రేవేటీకరణ సంస్కరణలకు లింక్ చేసింది. ఈ కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక ప్రతిపాదనలను ఉపసంహరించాలని కోరుతున్నాం. ఉద్యోగస్తులకు కనీసం ఇన్‌కం టాక్స్ రాయితీల ఊసేలేదు. నిరుద్యోగులకు ఎటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రస్తావించలేదు. ఎంఎస్ఎంఇలను బ్రహ్మాండంగా ఆదుకున్నామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ఈ కాలంలో 5లక్షల పరిశ్రమలు మూతపడినదానికి సమాధానం ప్రభుత్వమే చెప్పాలి. ఇటీవలె కేంద్ర ప్రభుత్వం ఇఎస్ఐ, పిఎఫ్ పరిధిలో లేని వారిని గుర్తించడంకోసం ఈశ్రమ పథకాన్ని తీసుకొచ్చింది.

వారికి ఏ రకంగా సహాయం చేస్తారో ప్రకటనలేదు. రైతులకు గిట్టుబాటుధర కల్పించడం కోసం ఏ చర్యలు లేవు. రైతులను మోసగించే బడ్జెట్ ఇది. కానీ పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు పన్నులు తగ్గించి ఆదుకుంది. ఈ బడ్జెట్‌లో విశాఖకేంద్రంగా రైల్వేజోన్ ఎటువంటి ప్రకటనలేదు. విభజన హామీలు, మెట్రో రైలు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీల విషయం ఏమాత్రం బడ్జెట్‌లో లేకపోవడం శోచనీయం. ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసింది. ఇది పూర్తిగా కార్పొరేట్ల బడ్జెట్ అని సిఐటియు గ్రేటర్ విశాఖనగర అద్యక్ష, కార్యదర్శులు కె.ఎం.శ్రీనివాస్, ఆర్.కె.ఎస్.వి. కుమార్‌లు తెలిపారు.

## వనదుర్గమ్మవారి ఆలయంలో

# ఘనంగా ప్రత్యంగిరా హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో అమావాస్య పర్వదినం సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు.దుష్ట శక్తులను రక్షించేది, శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హెూమాన్ని లోక శ్రేయస్సు కొరకు, సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హెూమాన్ని చేసారు.అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కూచిభట్ల.ప్రసాద్ గాడేపల్లి. పవన్ మరియు వేద పండితులు, వైదిక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పాల్గొన్నారు.

# భైరవ స్వామి భక్తులకు అన్న ప్రసాదం అందచేసిన గంట్ల శ్రీను బాబు కోరాడ ఈశ్వరరావు

## ప్రతి నెలా భక్తులు సౌకర్యార్థం దాతలు కలసి రావాలని పిలుపు



సింహాచలం (విజయభాను న్యూస్) :శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయం , శ్రీ భైరవ స్వామి దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు మంగళవారం అన్న ప్రసాద ప్యాకింగ్ రూపంలో అందించడం జరిగింది. అప్పన్న ఆలయ పాలక మండలి ప్రత్యేక ఆహ్వానితులు జర్నలిస్ట్ ఫోరమ్ అద్యక్షులు గంట్ల శ్రీను బాబు భైరవ స్వామి భక్తులు సింహాచలం వాస్తవ్యులు కోరాడ ఈశ్వరరావు ఆర్థిక సహకారంతో తో ఆహార పొట్లాలు వితరణ చేయడం జరిగింది. ఆలయ పర్యవేక్షకులు ముద్దాడ వెంకటరమణ చేతుల మీదుగా భక్తులకు అందించారు ఈ సందర్భంగా దాతలు కోరాడ ఈశ్వరరావు గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ ప్రతి నెల భైరవ స్వామి దర్శనానికి వేలల్లో భక్తులు వస్తున్నారని, అయితే వీరికి ఇక్కడ తినేందుకు ఆహారం దొరకక ఇబ్బంది పడుతున్నారని ఈ కారణం గా భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం జరగాలని సంకల్పం చేసుకున్నట్లు చెప్పారు తమ ప్రయత్నంలో మరింత మంది దాతలు ముందుకు వచ్చి చేతులు కలపాలని వీరు కోరారు దాతలు ముందుకు రావడం అభినందనీయం అని ఇఓ ఎంవి సూర్య కళ అన్నారు. కార్యక్రమం లో కోరాడ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్యాన మందిరం ఏడో వార్షికోత్సవం





యానాం (విజయభాను న్యూస్) : యానాం ధాన్య మందిరం ఏడో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు మంగళవారం ఉదయం స్థానిక ఎర్రగడ్డ లోని పిరమిడ్ ధ్యాన మందిరం లో పిరమిడ్ మాస్టర్ టేకు మోడీ వెంకట్రావు రాజమండ్రి నుంచి వచ్చిన పిరమిడ్ మాస్టర్ సాయిరాజ్ ఆధ్వర్యంలో కేక్ చేసి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# పరిహారం మంజూరు - బ్యాంకు ఖాతాలో జమ...మల్లాడి



యానాం (విజయభాను న్యూస్) : యానం శివారు సముద్రగర్భంలో చమురు సంస్థలు నిర్వహించిన కార్యకలాపాల వల్ల ఉపాధి కోల్పోయిన 3354 మంది మత్స్యకారుల ఖాతాల్లో 16కోట్ల 38 లక్షల 4వేల 670 రూపాయల ఆ సంస్థల నష్టపరిహారం ఎట్టకేలకు మంగళవారం జమ అయిందని అని పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో ఫోన్లో మాట్లాడారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి సహయ సహకారం తోనే ఈ పరిహారం విడుదల అయిందని అందుకు యానాం మత్స్యకారులు తరుపున ముఖ్యమంత్రి కి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ అదికార ప్రతినిధి మల్లాడి కృష్ణా రావు కృతజ్ఞతలు తెలిపారు మంగళవారం పరిహారం లబ్దిదారులకు ఖాతాలో జమ అయ్యేలా సీఎం చేసిన కృషి అభినందనీయమన్నారు.

# ఆర్థిక ఊతం లక్ష్యంగా బడ్జెట్



### ప్రత్యేక నిధి ద్వారా రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలు

రాష్ట్రాలకు ఆర్థిక సాయంగా రూ.లక్ష కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీని ద్వారా రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. కేంద్ర బడ్జెట్ సమావేశం సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తూ.. దేశ వ్యాప్తంగా జిల్లాల వారీగా వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి పథకం రూపొందించినట్లు చెప్పారు.

### క్రిప్టో కరెన్సీ లావాదేవీలపై 30శాతం పన్ను..!

క్రిప్టో కరెన్సీ లావాదేవీలపై 30శాతం పన్ను విధించనున్నట్లు నిర్మల ప్రకటించారు. ముఖ్యంగా డిజిటల్ కరెన్సీల ద్వారా ఆదాయం, ఆస్తుల బదిలీపై ఈ 30శాతం పన్ను ఉంటుందని స్పష్టం చేశారు. డిజిటల్ కరెన్సీతో జరిగే ఆస్తుల బదిలీపై ఒక శాతం టీడీఎస్ ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా ఈ ఆదాయంపై పన్ను మినహాయింపు మాత్రం ఉండదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

### త్వరలో అంతే.. కచ్చితంగా తేలని ఎల్ఐసీ ఐపీవో తేదీ..!

ఎల్ఐసీ ఐపీవోపై కేంద్రం కచ్చితమైన సమయాన్ని వెల్లడించకుండా గందరగోళాన్ని కొనసాగించింది. కానీ, బడ్జెట్ ప్రతుల్లో 2022 పెట్టుబడుల ఉపసంహరణ అంచనాలను సవరించింది. వీటిని పరిశీలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం ఒక పెద్ద ఐపీవో వంటిది ఉండవచ్చని అర్థమవుతోంది. ఆస్తుల విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం ఈ సారి కొంత వెనుకడుగు వేసింది. 2022-23 సంవత్సరానికి రూ.65 వేల కోట్లకు మాత్రమే ఈ లక్ష్యాన్ని నిర్దేశించుకొంది.

2021లో గంటా నలభై నిమిషాలపైనే, ఇప్పుడు గంటా 32 నిమిషాలపాటు ఆమె ప్రసంగించారు. సాధారణంగా బడ్జెట్ ప్రజంటేషన్ నిడివి 90 నిమిషాల నుంచి 120 నిమిషాలు(రెండు గంటలుగా ఉంటుంది). ఇక కేంద్ర బడ్జెట్ 2022 లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్. 2022-23 మొత్తం బడ్జెట్ విలువ రూ. 39 లక్షల 45 వేల కోట్లు. 2022-23 మొత్తం వనరుల సమీకరణ రూ. 22.84 లక్షల కోట్లు కాగా.. ద్రవ్యలోటు 6.9 శాతం ఉంది. రూ.17 లక్షల కోట్ల లోటు బడ్జెట్‌గా తేలింది.ఇక బడ్జెట్ సెషన్ రెండో దశ మార్చి 14 నుంచి ఏప్రిల్ 8 వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే.



### బడ్జెట్ ముఖ్య విషయాలు

2022-23 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. భారత్ 75 ఏళ్ల అమృత మహోత్సవాన్ని జరుపు కుంటుందని, వచ్చే 25 ఏళ్ల అమృత కాలానికి ఈ బడ్జెట్ పునాదని నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. అలాగే ముఖ్యంగా నాలుగు అంశాలపై.. ప్రధాని గతిశక్తి యోజన, సమీకృత అభివృద్ధి, అభివృద్ధి ఆదారిత పెట్టుబడులు, పరిశ్రమలకు ఆర్థిక ఊతం లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు.

### వేతన జీవులకు మరోసారి నిరాశ

ఎంతో ఆశగా ఎదురు చూసినప్పటికీ ఆదాయ పన్ను విషయంలో వేతన జీవులకు మరోసారి నిరాశ ఎదురైంది. పన్ను మినహాయింపుపై కేంద్రం ఎటువంటి ప్రకటన చేయలేదు. వ్యక్తిగత ఆదాయ పన్ను టారిఫ్‌లపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో వివరాలు వెల్లడించలేదు. దీంతో వేతన జీవులు బడ్జెట్‌పై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

### గతి 'మార్చే' శక్తి: 3 ఏళ్లలో 400 వందేభారత్ రైళ్లు

మౌలిక వసతుల సదుపాయాల రంగంలో ముఖ్యమైన రైల్వేల్లో కీలక మార్పులకు కేంద్రం శ్రీకారం చుట్టింది. అత్యాధునిక సదుపాయాలు, గంటకు 160 కిలోమీటర్ల కంటే వేగంతో దూసుకెళ్లే వందే భారత్ రైళ్లను మరిన్ని తేవాలని నిర్ణయించింది. ఇప్పటికే 100 రైళ్లను పట్టాలెక్కించేందుకు రైల్వే శాఖ సన్నద్ధం కాగా.. రాబోయే మూడేళ్లలో మరో 400 వందే భారత్ రైళ్లను తీసుకురానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

### విద్యార్థుల కోసం.. 'వన్ క్లాస్ - వన్ టీవీ'

బడ్జెట్‌లో విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 'ప్రధాని ఈ-విద్య కార్యక్రమం ద్వారా అనుబంధ విద్య విధానాన్ని మరింత విస్తరించనున్నాం. ప్రస్తుతం ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు 12 టెలివిజన్ ఛానళ్లు ఉండగా.. వీటిని 200 ఛానళ్లకు పెంచుతున్నాం. ఒక్కో తరగతికి ఒక్కో ఛానల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రాంతీయ భాషల్లోనూ టీవీల్లో తరగతుల బోధన చేపట్టనున్నాం' అని పేర్కొన్నారు.

### వాణిజ్య సిలిండర్ వినియోగదారులకు ఊరట..!

కేంద్ర బడ్జెట్ వేళ.. వాణిజ్య సిలిండర్ల వినియోగదారులకు ఉపశమనం కలిగింది. చమురు సంస్థలు 19 కిలోల ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.91.5 తగ్గించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వీటి ధరలు మంగళవారం(ఫిబ్రవరి ఒకటి) నుంచి అమల్లోకి రానున్నాయి. దాంతో ఈ సిలిండర్ ధర దిల్లీలో రూ.1,907 గా ఉండనుంది.

### హైటెక్ వ్యవసాయం.. బడ్జెట్‌లో నిర్మలమ్మ ప్రోత్సాహం

ప్రపంచంలోని వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం అతి పెద్దది. అత్యధికమంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయరంగానికి ఊతం ఇచ్చేలా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజా బడ్జెట్‌లో కొన్ని కీలక ప్రకటనలు చేశారు. వరి- గోధుమ కొనుగోళ్లు, మద్దతు ధరల కోసం రూ.2.37లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

### డిజిటల్ భారత్‌కు 'బడ్జెట్' రైట్ రైట్..!

దేశాన్ని 'డిజిటల్ ఇండియా'గా తీర్చిదిద్దేందుకు ఈసారి బడ్జెట్ (Union Budget 2022)లో సాంకేతికతపై ప్రత్యేక దృష్టిసారించింది కేంద్ర ప్రభుత్వం. ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా డిజిటల్ కరెన్సీని తీసుకురానుంది. ఈ ఏడాదిలోనే డిజిటల్ రూపీని అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ 2022-23 ప్రసంగంలో ప్రకటించారు. ఇక దీంతో పాటు 5జీ టెక్నాలజీని కూడా రానున్న ఆర్థిక సంవత్సరంలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు.

# వేటి ధరలు పెరుగుతాయ్..?

## ఏఏ వస్తువుల ధరలు తగ్గుతాయంటే..!

న్యూఢిల్లీ: 2022-23 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంటన్నరకు పైగా ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం సాగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తం బడ్జెట్ అంచనాలు రూ.39 లక్షల కోట్లు అని నిర్మలా సీతారామన్ తెలిపారు. అయితే, ఈ బడ్జెట్‌లో తమకు మేలు చేకూర్చే నిర్ణయం వస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూసిన వేతన జీవులకు మాత్రం ఈసారి నిరాశే ఎదురైంది.

ఆదాయపన్ను మినహాయింపులపై ఎలాంటి ప్రకటన రాలేదు. 5జీ సేవలు, ఈ-పాస్‌పోర్ట్, క్రిప్టో కరెన్సీపై ట్యాక్స్, డిజిటల్ కరెన్సీ, ఐటీ రిటర్న్ దాఖలులో మరో మినహాయింపు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు డిడక్షన్ పెంపు, విద్యార్థుల కోసం వన్ క్లాస్.. వన్ ఛానల్ మొదలైనవి ఈ బడ్జెట్‌లో కీలక ప్రకటనలుగా నిలిచాయి. ఇక తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రభావంతో కొన్ని వస్తువుల ధరలు పెరిగితే, మరికొన్నింటి ధరలు తగ్గే అవకాశాలు ఉన్నాయి. అసలు ఏ వస్తువుల ధరలు పెరగనున్నాయి, ఏ వస్తువుల ధరలు తగ్గనున్నాయి అనే విషయాలను ఒకసారి పరిలీస్తే..

### ధరలు పెరిగేవి..

- గొడుగులు(దిగుమతి చేసుకునే వాటిపై సుంకం 20 శాతం మేర పెరగనుంది)
- అలాగే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అన్ని వస్తువులు.

ఉదా: ప్లాస్టిక్ ఐటమ్స్, ఫర్టిలైజర్స్, ఐరన్, స్టీల్, మెడికల్ పరికరాలు, ఎలక్ట్రానిక్ పరికరా లు, ఆర్గానిక్ కెమికల్స్

-ధరలు తగ్గేవి..

-వస్త్రాలు - నగలు - మొబైల్ ఫోన్స్ - మొబైల్ ఛార్జర్

- చెప్పులు - స్టీల్ స్క్రాప్స్

# న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం

*- ఆశ వర్కర్స్‌కు పి.ఆర్.సిలో గౌరవ వేతనం 15000 రూ.లు పెంచాలని డిఎం&హెచ్ఓ వద్ద ధర్న*

*- రంపచోడవరంలో చనిపోయిన ఆశ వర్కర్ కు నష్ట పరిహారం చెల్లించాలి*




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆశ వర్కర్స్‌కు గౌరవ వేతనం 15000 రూ.లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పిఆర్‌సి సమస్యను పరిష్కరించాలని, రంపచోడవరంలో మరణించిన ఆశ వర్కర్స్‌కు 10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ డి.ఎం అండ్ హెచ్.ఓ ఆఫీస్ వద్ద ఎపి ఆశా వర్కర్స్ యూనియన్, విశాఖనగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షరాలు పి.మణి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పిఆర్‌సిలో ఆశా వర్కర్స్‌కు గౌరవ వేతనం గురించి కనీస ప్రస్తావన లేకపోవడం అన్యాయమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా గౌరవ వేతనం 15000రూ.లకు పెంచాలని డిమాండ్ చేసారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిఆర్‌సి సమస్యను తక్షణం పరిష్కారం చేయాలని కోరారు. రంపచోడవరంలో గడిచిన 36రోజులుగా చనిపోయిన ఆశా వర్కర్స్‌కు నష్టపరిహారం చెల్లించాలని నిరాహారదీక్షలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అలాగే గత సంవత్సరం చెల్లించాల్సిన పల్స్‌పోలియో డబ్బులు ఇప్పటికీ చెల్లించకపోవడం అన్యాయం. గత సంవత్సరం కొత్తగా తీసుకున్న ఆశావర్కర్లును స్థానిక ప్రాంతాలకు తక్షణం బదిలీ చేయాలని, అంతవరకు రవాణా ఛార్జీలు చెల్లించాలని కోరారు. ఆశ వర్కర్లకు ప్రభుత్వ శెలవులు, మెటర్నటీ లీవులు అమలు చేయాలని, రిట్కెర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, 10లక్షల రూ.లు గ్రూపు ఇన్సూరెన్సు కల్పించాలని, విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైన ఆశా వర్కర్లుకు వేతనం చెల్లించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సుదీర్ఘకాలంగా ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పెడచెవిన పెట్టడం శోచనీయమన్నారు. ఆశ వర్కర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కరించని పక్షాన ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. స్థానికంగా 6, 7 మాడ్యూల్స్ ట్రైనింగ్ అయిన ఆశా వర్కర్స్‌కు పారితోషకం తక్షణం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లు యాప్‌లు పనిచేయడానికి అనుకూలంగా లేవని తక్షణం వాటిని మార్చి ఆధునిక సెల్‌ఫోన్లు ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్స్‌కు జాబ్ ఛార్ట్‌లో లేని పనులను అప్పజెప్పవద్దని, ఎ.ఎన్.ఎంలు ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని కోరారు.

ఈ ధర్నాలో సిఐటియు నగర కార్యదర్శి వి.కృష్ణారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుండి 7వ తేదీ వరకు స్టీల్‌ప్లాంట్ రక్షణకై జరుగుతున్న కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో ఆశా వర్కర్లు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు పి.వెంకటరావు, కె.కుమారి, ఆశా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.పద్మ, వి.మేరి, నాయకులు బి.లీలావతి, వి.వరలక్ష్మి, ఎన్.సునీత, పి.పద్మావతి, సిహెచ్ శార్వాణి, నజ్మా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ 2022 కీలకాంశాలు..



- రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి వడ్డీ రహిత రుణ పరిమితిని రూ.15 వేల కోట్ల నుంచి రూ.లక్ష కోట్లు కేటాయింపు
- రాష్ట్రాలకు 50 ఏళ్ల పాటు వడ్డీ రహిత రుణాలు
- ఈ ఏడాది ద్రవ్యలోటు 6.9 గా ఉంటుందని అంచనా
- 2023లో ద్రవ్యలోటు 6.4 గా ఉంటుందని అంచనా
- 2022 మూలధన వ్యయం 35.4 శాతానికి పెంపు
- రూ.7.50 లక్షల కోట్లు కేటాయింపు
- ప్రతి తరగతికి ఒక టీవీ ఛానెల్ ద్వారా పాఠాలు, ప్రాంతీయ భాషల్లో పాఠాలు, ప్రస్తుతం 12 విద్యా టీవీ ఛానెల్స్ ఉండగా.. వీటిని 200 కి పెంపు
- 2 లక్షల అంగన్వాడీ కేంద్రాల అప్‌గ్రెడేషన్
- 75 జిల్లాల్లో 75 ఈ బ్యాంకులు(డిజిటల్ బ్యాంక్స్)
- అన్ని పోస్టాఫీసుల్లో బ్యాంకింగ్ సేవలు. డిజిటల్ పేమెంట్, నెట్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు
- ఇకపై డిజిటల్ పాస్‌పోర్టులు. చిప్ ఆధారిత పాస్‌పోర్టులు మంజూరు
- పీఎం గృహ నిర్మాణ పథకానికి రూ.48 వేల కోట్ల కేటాయింపులు
- ప్రధాని ఆవాస్ యోజన కింద 80 లక్షల ఇళ్లు నిర్మాణం
- అర్బన్ ఏరియాలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టులుగా షిప్స్ ఉపయోగిస్తాం
- పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ఉన్నత స్థాయి ప్యానెల్ ఏర్పాటు
- వచ్చే 3 ఏళ్లలో 400 కొత్త వందే భారత్ రైళ్లు
- దేశవ్యాప్తంగా వంద గతిశక్తి కార్గో టెర్మినల్స్ నిర్మాణం
- 25 వేల జాతీయ రహదారుల నిర్మాణం
- మేకిన్ ఇండియాలో భాగంగా 60 లక్షల ఉద్యోగాల కల్పన
- డిజిటల్ యూనివర్సిటీల ఏర్పాటుకు పూర్తి సహకారం
- వంట నూనె దేశీయంగా ఉత్పత్తి చేసేలా చర్యలు
- పట్టణ ప్రణాళిక, ప్రజా రవాణాపై అధ్యయనం
- రూ250 కోట్లుతో 5 విద్యా సంస్థల ఏర్పాటు
- ఇకపై కేంద్ర మంత్రిత్వ శాఖల లావాదేవీలు ఆన్‌లైన్‌లోనే
- అన్ని కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కాగిత రహిత విధానం
- త్వరలో 5 జీ టెక్నాలజీ సేవలు, 2022 నాటికి 5 జి స్పెక్ట్రమ్ వేలం
- 2025 నాటికి ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ పూర్తి
- పీపీపీ రూపంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆప్టికల్ ఫైబర్ కేబులింగ్
- ఎగుమతుల ప్రోత్సాహకానికి ఎస్ఈజెడ్‌లో సమూల మార్పులు
- ఎగుమతుల ప్రోత్సాహకానికి కొత్త చట్టం
- రక్షణ రంగంలోనూ ఆత్మనిర్భర్ భారత్ అమలు
- రక్షణ రంగంలో పరిశోధనలకు ప్రైవేట్ పరిశ్రమలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలకు అవకాశం
- డిఫెన్స్ బడ్జెట్‌లో 25 శాతం డిఫెన్స్ రీసెర్చ్ కోసం కేటాయింపులు
- పర్యాటక ప్రాంతాల్లో పీపీపీ పద్ధతిలో అభివృద్ధి పనులు
- ఎనిమిది పర్యాటక ప్రాంతాల్లో 60 కిమీ మేర రోప్‌వేలు
- సోలార్ ఎనర్జీ ఉత్పత్తి కోసం రూ.19500 కేటాయింపులు
- 10 రంగాల్లో క్లీన్ ఎనర్జీ యాక్షన్ ప్లాన్
- ఎంఎస్ఎంఈల ఉత్పత్తుల అమ్మకాలకు ప్రత్యేక పోర్టల్
- వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలకు ప్రత్యేక పోర్టల్
- పీపీపీ మోడల్‌లో ఆహార శుద్ధి పరిశ్రమలు
- ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- నిధుల సమీకరణకు సావర్ గ్రీన్ బాండ్ల
- త్వరలో డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టనున్న ఆర్బీఐ
- 2022 - 23లోనే అమల్లోకి డిజిటల్ కరెన్సీ
- డిజిటల్ కరెన్సీ కోసం బ్లాక్ చైన్ టెక్నాలజీ
- ఎలక్ట్రికల్ వాహనాలకు మరిన్ని ప్రోత్సాహకాలు
- త్వరలో రహదారులపై బ్యాటరీలు మార్చుకునే సౌకర్యం
- ప్రజారవాణాలో ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగానికి ప్రణాళికలు
- పెట్రో డీజిల్ వినియోగాన్ని భారీగా తగ్గించే వ్యూహం
- వచ్చే 5 ఏళ్లలో 60 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. వద్ధిరేటులో మనం ముందున్నామని
- దేశ వ్యాప్తంగా కొత్తగా 25 వేల జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టినట్లు నిర్మల తెలిపారు.
- వచ్చే ఐదేళ్లలో 13 లక్షల కోట్ల ఉత్పత్తి ఆధారిత ఇన్సెంటివ్‌లు అందిస్తున్నట్లు నిర్మల పేర్కొన్నారు.
- చిన్న, మధ్యతరహా రైతుల కోసం వన్‌నేషన్ వన్‌ప్రొడక్ట్ పథకం అమలు
- 2023 నాటికి 2 వేల కి.మీ రైల్వే లైన్లు పెంపు
- రవాణ రంగంలో మౌలిక సదుపాయాల కోసం రూ.20 వేల కోట్లు కేటాయింపులు భారత్‌లో అవసరాలకు అనుగుణంగా మెట్రో రైలు కనెక్టివిటీ
- వచ్చే ఐదేళ్లలో 13 లక్షల కోట్ల ఉత్పత్తి ఆధారిత ఇన్సెంటివ్‌లు
- చిన్న రైతులు, చిన్న పరిశ్రమలకు అనుగుణంగా రైల్వే నెట్‌వర్క్
- వ్యవసాయ క్షేత్రాల పర్యవేక్షణకు కిసాన్‌డ్రోన్‌లను అభివృద్ధి
- దేశవ్యాప్తంగా సేంద్రీయ వ్యవసాయానికి ప్రొత్సాహం
- కృష్ణ,పెన్నా,కావేరి నదుల అనుసంధానానికి ప్రణాళిక
- ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్ మరింత సులభతరం, రెండేళ్ల దాకా రిటర్స్ ఫైల్ చేసుకునే అవకాశం

# కేంద్రం కీలక సంస్కరణ.. దేశంలో ఎక్కడి నుంచైనా భూ రిజిస్ట్రేషన్..!

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ 2022లో నూతన భూ సంస్కరణలు ప్రవేశపెట్టింది. ఒకే దేశం - ఒకే రిజిస్ట్రేషన్ కి సంబంధించిన విషయాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. 'ఒకే దేశం ఒకే రిజిస్ట్రేషన్' సాఫ్ట్‌వేర్ నేషనల్ జెనరిక్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (NGDRS)తో దేశంలో ఎక్కడి నుంచైనా భూములు రిజిస్ట్రేషన్? చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా డీడ్‌లు, రిజిస్ట్రేషన్లకు నూతన ఆధునిక వ్యవస్థను తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు.

"మెరుగైన జీవన సౌలభ్యం కోసం, దేశంలో సులభంగా వ్యాపారం చేయడానికి వీలుగా వన్ నేషన్ - వన్ రిజిస్ట్రేషన్ విధానం ఏర్పాటు చేయనున్నట్లు" సీతారామన్ తెలిపారు. అలాగే, దేశంలో సులభంగా వ్యాపారం చేయడానికి 25,000 ఒప్పందాలు తొలగించామని, 1,486 యూనియన్ చట్టాలను కూడా రద్దు చేసినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. చెల్లింపులలో జాప్యాన్ని తగ్గించడానికి ఆన్ లైన్ బిల్లు చెల్లింపు వ్యవస్థ గురించి అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలతో మాట్లాడినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగే, ఎంటర్‌ప్రైజ్, హబ్‌ల అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక మండలాల చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొని రావాలని ఆమె తన బడ్జెట్ 2022 ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కొత్త చట్టం ఇప్పటికే ఉన్న పారిశ్రామిక ప్రాంతాలను కవర్ చేస్తుందని, ఎగుమతులలో పోటీతత్వాన్ని పెంపొందిస్తుంది అని కేంద్ర ఆర్థిక మంత్రి తెలిపారు. 'ఒకే దేశం ఒకే రిజిస్ట్రేషన్' సాఫ్ట్‌వేర్‌తో నేషనల్ జెనరిక్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సిస్టమ్‌తో ఏకీకరణను అమలులోకి తీసుకోవడం, డీడ్స్, డాక్యుమెంట్‌లను ఎక్కడైనా ఏకరీతిగా నమోదు చేయడానికి ప్రోత్సహించబడుతుంది.

# సుస్థిర అభివృద్ధి సాధనలో ఏపీకి నాల్గవ స్థానం

- టీడీపీ నేత కుమారుడికి పునర్జన్మనిచ్చిన జగన్ ప్రభుత్వం
- సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో గణనీయమైన ప్రగతి
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుస్థిర అభివృద్ధి సాధనలో మెరుగైన ర్యాంకు సాధించి ముందువరుసలో నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వియజసాయి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. పేదరిక నిర్మూలన, మౌలికవసతుల కల్పన, విద్య, వైద్య ప్రమాణాలు, లింగసమానత్వం, పారిశుధ్యం, ఆర్థికవృద్ధి తదితర అంశాల ఆధారంగా ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా ఇచ్చిన ర్యాంకింగ్స్ లో 72 పాయింట్లు సాధించి ఏపీ దేశంలోనే నాలుగోస్థానంలో నిలిచిందని అన్నారు.

క్యాన్సర్ తో బాధపడుతున్న తూర్పు గోదావరి జిల్లా టీడీపీ నేత కుమారుడికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలిచిందని, వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.7.50 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. వైద్యం చేయించుకున్న ఆ యువకుడు ప్రస్తుతం పూర్తిగా కోలుకుని ఇంటికి చేరుకోవడం సంతోషంగ ఉందని అన్నారు.

అదప సమయంలో అండగా నిలిచిన ప్రబుత్వానికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసిందని అన్నారు. ప్రజాసంక్షేమం విషయంలో పార్టీ చూడం, ప్రాంతం చూడం అన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటలకు ఇటువంటి సంఘటనలు అద్దంపడుతుంటాయని అన్నారు.

ఏంపిఈడిఏ (మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్ పోర్ట్ డవలప్ మెంట్ అథారిటీ) యొక్క వివిధ ఎగుమతుల ప్రోత్సాహక పథకాలతో భారతదేశం ఏప్రిల్ నుండి డిసెంబర్ 2021 వరకు సముద్ర ఉత్పత్తుల ఎగుమతులలో 35% నుండి 6.1 బిలియన్ల వృద్ధిని నమోదు చేసిందని అన్నారు.

2020తో పోలిస్తే, ఎగుమ తులలో గణనీయమైన ప్రగతి సాధించిందిని, పెరిగిన ఎగుమతులతో భారతదేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందుతుందని అన్నారు.

# సింహగిరి పై ఏకాంతంగా సింహాద్రినాధుని తెప్పోత్సవం

## వేణుగోపాలునిగా అప్పన్న దర్శనం





సింహాచలం (విజయభాను న్యూస్) : సింహగిరి కొండ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ ఈశాన్యం లోగల

కోనేరులో స్వామివారి తెప్పోత్సవంరంగ రంగ వైభవముగా కోవిడ్ నిబంధనలు రీత్యా ఏకాంతంగా శాస్త్రోక్తంగా వైదికులు అర్చక స్వాములు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించగా స్వామివారి వేణుగోపాలుని అవతహరంలో దర్శనం ఇవ్వగా స్వామి ఉత్సవ మూర్తులకు బదులుగా స్వామి పాదుకలను హంసవాహనం పై ఉంచి ఉత్సవం నిర్వహించారు తదుపరి శ్రీ స్వామివారి గ్రామ తిరువీధి ఉత్సవంలో ఆలయ ఈవో ఎంవి సూర్య కళ స్థానాచార్యులు హాల్దార వైదిక స్వాములు ధర్మ కర్తలు ప్రత్యేక ఆహ్వానితులు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు



# అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన ఆంధ్ర యూనివర్సిటీ

- వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఏయూ రియల్ ఎస్టేట్, రాజకీయ నాయకులకు వేదిక అయింది
- అప్రజాస్వమిక విధానాలపై ముఖ్యమంత్రికి భహిరంగ లేఖ
- పది రోజుల్లో స్పందన రాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతంగా విస్తృతం చేస్తాం
- విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు హెచ్చరిక



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచం గర్వించదగ్గ మేధావులను అందించిన ఆంధ్ర యూనివర్సిటీ నేడు అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక

వి.జే.ఎఫ్ ప్రెస్ క్లబ్ లో పదహారు విద్యార్థి, యువజన, అభ్యుదయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివ్సిటీలో ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అందులో వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని గత రెండు నెలల క్రితం ఆంధ్రా యూనివ్సిటీలో అనేక అక్రమాలు అప్రజాస్వమిక విధానాలపై ముఖ్యమంత్రికి భహిరంగ లేక పేరుతో ఒక కరపత్రం విడుదల చేశాం, ఇంతవరకూ యూనివర్సిటీ యాజమాన్యం నుంచి గాని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదని పది రోజుల్లో స్పందన రాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతంగా విస్తృతం చేస్తామని హెచ్చించారు.

సమావేశములో యూనివర్సిటీ ప్రోగ్రెసివ్ ఫోరమ్ కన్వీనర్ డా. పొన్నాడ శ్రీనివాస్ మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆంధ్రా యూనివ్సిటీ రియల్ ఎస్టేట్ మరియు రాజకీయ నాయకులుకు అడ్డాగా మారిందని, వాళ్ల రక్షణ కోసం మాత్రమే ఇనుప కంచెలు నిర్మించి ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసి పరిశోధనలకు వాడవలసిన రూస నిధుల్ని దారిమల్లించి దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు, 20 డిపార్ట్ మెంట్లను మూసివేయడం, 200 మంది గెస్ట్ ఫ్యాకల్టీ ని రోడ్డున పడేయటం, యుజిసి నిబంధనలకు విరుద్ధంగా ఎయిడెడ్ స్టాఫ్ ను యూనివర్సిటీ కి తీసుకు రావటం అన్యాయం తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు. ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు ఫణీంద్ర మాట్లాడుతూ యూనివర్సిటీ స్థలాలు అక్రమ లీజులు లు అడ్డగోలుగా ఫీజులు పెంచటం, దారుణమన్నారు, పి.డి.ఎస్.ఓ సురేష్ మాట్లాడుతూ ఈ విధానాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్లో ఈ విద్యాలయం ప్రైవేటు కంపెనీగా మారుతుందని ఆశ్చర్యం వ్యక్త పరిచారు, పి ఎస్ ఎఫ్ నుండి కె. దేవ పరిశోధనలకు నిలయమైన ఇనిస్టిట్యూట్ లో పరిశోధనలకు, విద్యాభివృద్ధికి ఆలోచించకుండా ఆయన వారసత్వ సంపదగా భావిస్తున్నారని ఆరోపించారు.

ఈ సమావేశానికి హాజరైన వారు టీ ఎస్ ఎఫ్ రాజ్ కుమార్, డి హెచ్ పి ఎస్ ప్రభాకర్, ఏ ఐ డి ఎస్ ఓ అభిలాస్, ఏ ఐ వై ఎఫ్ కన్న బాబు, వైఎస్సార్సీపీ మేధావి విభాగం రవి కుమార్, అంబేద్కర్ భవన్ ఛైర్మెన్ కళ్యాణ్ రావు మరియు ఇంకా మరి కొంత మంది ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ బి కే ల ద్వారా పంటల సమాచారం అందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పంటల సమాచారాన్ని అందిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని వ్యవసాయ, ఉద్యానవన క్షేత్ర అధికారులతో పంటల విషయమై సమీక్షించారు. క్షేత్రాధికారులు నేరుగా పొలాలకు వెళుతూ రైతులందరికీ అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు పంటలపై అవగాహన కల్పించి దిగుబడి వచ్చేలా సలహాలు సూచనలు అందించాలన్నారు. అధికారు లు నేరుగా రైతుల తో మాటా ్డుతూ పంటల సాగు గురించి పత్రాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఫిబ్రవరి నెల రైతులకు కీలకమైన సమయ మని కాబట్టి పంటలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకునే బాధ్యత అధికారులపై ఉందన్నారు.

కనీస మద్దతుధర వచ్చేలా సాగును ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టరు 20 మంది రెవెన్యూ సిబ్బందికి జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పించి పదోన్నతి పత్రాలను అందజేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎమ్ .వేణుగోపాల్ రెడ్డి , డి ఆర్.డి.ఏ. పి.డి. వి. విశ్వేశ్వరరావు, వ్యవసాయ శాఖ జేడీ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ లేఖలలో స్ఫూర్తిని కలిగించే భావోద్వేగాలు

## గీతం వెబ్ నార్ లో పిజి భట్

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్): మహత్మ గాంధీ తన జీవిత కాలంలో ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు రాసిన వేలాది లేఖలలో స్ఫూర్తిని కలిగించే భావోద్వేగాలు వ్యక్తం అయ్యేవని విశ్రాంత నౌకాదళ అధికారి, సామాజిక పరిశోధకుడు పిజి భట్ పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ నిర్వహించిన వెబ్ నార్ లో ఆయన గాంధీ రచనల పై పరసంగించారు. మహాత్మా గాంధీ 54 సంవత్సరాల పాటు నెలకు సగటున 50 చొప్పున 32,340 లేఖలను రాశారని పిజి భట్ పేర్కొన్నారు. గాంధీ తన లేఖల ద్వారా సరళమైన ఆంగ్ల పదాలతో చెప్పదలచుకున్న విషయాలను సూటిగా వివరించేవారని తెలిపారు. పలు మార్లు జైళ్ళలో ఉన్నప్పటికీ పలువురు నాయకులను లేఖల ద్వారా కార్యోన్ముఖులను చేసేవారని వెల్లడించారు. గాంధీ మహత్ముడు లేఖలతో పాటు యంగ్ ఇండియా, హరిజన్, నవజీవన్, ఇండియన్ ఒపీనియన్ పత్రికల ద్వారా 5వేలకు పైగా రచనలు చేశారని భట్ వివరించారు. గాంధీ సంపాదకుడుగా 1903 సంవత్సరంలో ప్రారంభించిన ఇండియన్ ఒపీనియన్ మ్నొదలు తాను తుదిశ్వాస విడిచేవరకు రచనా వ్యాసంగాన్నికొనసాగించారని తెలిపారు. ప్రపంచంలో ఇంతగా రచనల ద్వారా ప్రభావితం చేసిన వ్యక్తులు కనపడరని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమానికి గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డైరక్టర్ పి.శ్రీధర్ అధ్యక్షత వహించగా గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని సంధాన కర్తగా వ్యవహరించారు.

# మహిళలకు అన్యాయం జరిగితే చంద్రబాబు క్షమించరు

అమరావతి (విజయభాను న్యూస్): భవానిపురం లో లైంగిక వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న 14 ఏళ్ళ దీక్షిత గౌరి కుటుంబాన్ని పరామర్శించిన విజయవాడ పార్లమెంటు టీడీపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, టీడీపి పోలిట్ బ్యూరో సభ్యులు, బిసి నాయకులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర టీడీపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం ఎస్ రాజు, పార్లమెంటు కోఆర్డినేటర్ లింగమనేని శివరామ ప్రసాద్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వాసం మునెయ్య, డివిజన్ టీడీపి అధ్యక్షులు సురభి బాలు మరియు టీం టీడీపి విజయవాడ కుటుంబ సభ్యులు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాలికను వేధించిన వినోద్ జైన్ ను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని, మహిళలకు అన్యాయం జరిగితే చంద్రబాబు క్షమించరని, నిందితునికి శిక్ష పడేవరకు తెలుగుదేశం పార్టీ పోరాడుతుందని తెలిపారు. అన్ని విధాలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు.








**VIJAYABHANU - Visakhapatnam**

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com